# సూర్య

www.suryaa.com



## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

గురువారం | 9 | మే | 2024 | పేజీలు : 8




# విజయం బీజేపీదే

హనుమకొండ సూర్య ప్రతినిధి, మే 08, మేజర్ న్యూస్ : విజయం బిజేపి దేనని మొదటి మూడు విడతల్లో జరిగిన ఎన్నికల్లో నే బిజేపి విజయం ఖరారైందని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. బుధవారం గ్రేటర్ వరంగల్ పరిధిలోని లక్ష్మీపూర్ లో ఏర్పాటు చేసిన ఓరుగల్లు జనసభలో ముఖ్య అతిథిగా భారత ప్రధాని నరేంద్రమోడీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ భద్రకాళి అమ్మ వారి పాదాలకు , రామప్ప, వేయిస్తంభాల మందిరానికి నమస్కారం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాకతీయు లు ఏలిన పవిత్ర నేల ఓరుగల్లు అన్నారు. మొదటి మిగతా 2లో..

ప్రపంచంలోనే ఇప్పుడు భారత్ నెంబర్ వన్

మొదటి మూడు విడతల్లో జరిగిన ఎన్నికల్లో ఖరారైన బిజేపి విజయం

అబద్దాల కోరు కాంగ్రెస్

ఇండియా కూటమి కాదు అది బలాత్కార్ కూటమి

వేములవాడ రాజన్న మీద ఒట్టు వేస్తూ సనాతన ధర్మంపై దాడి చేస్తున్నారు

మందకృష్ణ మాదిగకు నేను ఇచ్చిన మాట మర్చిపోలేదు

ప్రధాని నరేంద్రమోదీ




కీ॥శే॥ సిరంగి యాదలక్ష్మీగారు
స్వర్గస్తులైనారు 30-04-2024

## దశదినకర్మ

స్వస్తిశ్రీ క్రోధి నామ సం॥ చైత్ర బ॥ సప్తమి
తేది : 30 -4 -2024 మంగళవారం రోజున రాత్రి 8:30 ని॥లకు..
మా తల్లిగారైన

### కీ॥శే॥ సిరంగి యాదలక్ష్మి గారు

స్వర్గస్తులైనారని తెలుపుటకు చింతిస్తున్నాము.
తేది: 09-05-2024 గురువారం రోజున
దశదినకర్మ జరుపబడును.కావున తామందరు
విచ్చేసి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ...

బాధాతప్త హృదయాలతో

ఇట్లు:
కుమారులు : సిరంగి సంతోష్ కుమార్
సిరంగి సనత్ కుమార్
కూతుర్లు : జంగిలి సునిత - సూదకర్ రావు
అల్లుండ్లు : కుంట కవిత - ప్రవీణ్ కుమార్
మనుమలు - మనుమరాళ్ళు
మరియు బంధుమిత్రులు.....

కార్యస్థలం:
సంతోష్ నర్సింగ్ హోమ్
పరకాల జి॥ హనుమకొండ

సహపంక్తి భోజనము:
తేది : 09-05-2024 మధ్యాహ్నం 01-00 గ॥లకు

# విజయం బిజేపిదే

ప్రపంచంలోనే ఇప్పుడు భారత్ నెంబర్ వన్

మొదటి మూడు విడతల్లో జరిగిన
ఎన్నికల్లో ఖరారైన బిజేపి విజయం

అబద్దాల కోరు కాంగ్రెస్

ఇండియా కూటమి కాదు అది బలాత్కార్ కూటమి

వేములవాడ రాజన్న మీద ఒట్టు వేస్తూ
సనాతన ధర్మంపై దాడి చేస్తున్నారు

దేశాన్ని ఇప్పుడు తప్పుడు వాళ్ల చేతిలో పెట్టవద్దు

డబుల్ ఆర్ ట్యాక్స్ రూపంలో దోపిడి చేస్తున్నారు

మందకృష్ణ మాదిగకు నేను ఇచ్చిన మాట మర్చిపోలేదు

బిజేపికి అండగా ఉంటున్న వరంగల్ ప్రజలు

కాంగ్రెస్‌కు తెలంగాణ ఎటిఎం లాగా మారింది

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన
తరువాత తెలంగాణలో అభివృద్ధి ఆగిపోయింది

ప్రధాని నరేంద్రమోదీ



మొదటి పేజీ తరువాయి..

మూడు విడతల్లో జరిగిన ఎన్నికల్లో బిజేపి విజయం ఖాయమైంద న్నారు. మూడు దశల్లో కలిపి కాంగ్రెస్ గెలిచే సీట్లు కనిపించడం లేదని అందుకే ఆ పార్టీ ఇప్పుడు గెలిచే సీట్లను భూతద్దం పెట్టి చూసుకుంటున్నదని చెప్పారు. నాలుగో దశ తరువాత మైక్రో స్కోప్ పెట్టుకుని చూడాల్సి ఉంటుందని తెలిపారు. మా కర్మ భూమి అహ్మదాబాద్‌లో ఇక్కడి భద్రకాళీ మాత ఉంటుందని అన్నారు. మాకు వరంగల్ చాలా ముఖ్యమైనదని , 40 ఏండ్ల క్రితమే బిజేపి వరంగల్ సీటు గెలిచిందని చెప్పారు. ఎప్పుడు కష్టం వచ్చినా బిజేపికి అండగా ఉన్నారని పేర్కొన్నారు.

## దేశాన్ని ఇప్పుడు తప్పుడు వాళ్ల చేతిలో పెట్టవద్దు...

దేశాన్ని ఇప్పుడు తప్పుడు వాళ్ల చేతిలో పెట్టవద్దని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. వికసిత్ భారత్, వికసిత్ తెలంగాణ అని, ప్రపంచంలో భారత్ ఇప్పుడు నెంబర్ వన్ పిల్లల ఉజ్వల్ భవిష్యత్ కోసం ఆఫ్‌కి బార్ బిజేపి సర్కార్ అని అన్నారు. 10 ఏండ్ల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు పెద్ద నగరాల్లో బాంబు పేలుళ్ల , పెద్ద కుంభ కోణాలు ఉండేవని తెలిపారు. ఇప్పుడు ఇండియా కూటమి వస్తే ఐదేండ్లలో ఒక్కో ఏడాదికి ఒక్కో పీఎం ఉంటారని అన్నారు. ఇండియా కూటమి కాదు అది దేశాన్ని బలాత్కార్ కూటమి అని ఏడాదికి ఒక పీఎం ఉంటారని ఆ కూటమిలోని ఒక్కో పార్టీకి ఒక్కో ప్రధాన మంత్రి ఉంటారని ఎద్దేవ చేశారు.

## అబద్దాల కోరు కాంగ్రెస్....

కాంగ్రెస్ అబద్దాల కోరు అని సోనియా పుట్టిన రోజు రుణమాఫి చేస్తామని చెప్పిందనికానీ కాంగ్రెస్ ప్రభుత్వ రుణమాఫీ హామి నెరవేర్చలేదని చెప్పారు. లోక్ సభ ఎన్నికల కోసం మళ్లీ మోసం చేస్తున్నారని ఇప్పుడు ఆగస్టు 15 అంటున్నారని ఆగస్టు 15న రైతుబంధు ఇవ్వరని లోక సభ ఎన్నికలు అవ్వగానే చేతులు ఎత్తేస్తారని పేర్కొన్నారు. వేముల వాడ రాజన్న పేరు




మీద ఒట్టు వేసి సనాతన ధర్మంను తిట్టే వాళ్లు దేవుని పై ఒట్టు వేస్తున్నారని చెప్పారు. ఇలాంటి వారిని నమ్మ వద్దన్నారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల ముందు తెలంగాణ అమర వీరులకు పెన్షన్ , 250 గజాల జాగా, మహిళలకు 2500 ఇస్తామని చెప్పిందని, ఒక్క హామిని నెరవేర్చలేదని తెలిపారు.పైగా కరెంట్ కోతలు పెరిగాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ నమ్మక ద్రోహ పార్టీ అన్నారు. కాంగ్రెస్ వచ్చిన తరువాత తెలంగాణలో అభివృద్ధి అగిపోయిందని, డబ్బులు ఏమవుతున్నాయని ప్రశ్నించారు. ఆర్ ఆర్ టాక్స్ హైదరబాద్, ఢిల్లీ చెరో భాగం వెళ్తున్నదని కాంగ్రెస్ కు తెలంగాణ ఏటిఎం లాగా అయిందని చెప్పారు.కాంగ్రెస్ వచ్చాక రాష్ట్ర ఖజానా ఖాళీ అయిందని చెప్పారు. బిజేపి వచ్చిన తరువాత బ్లాక్ మనీ , అవినీతి మనీ బయటకి తెస్తుంటే అవినీతిపరులు మోదీని తిడుతున్నారని చెప్పారు. అంబెద్కర్ మత




రిజర్వేషన్లు ఇవ్వొద్దని చెప్పారని కాంగ్రెస్ కర్ణాటకలో బీసి రి జర్వేషన్లు ముస్లీంలకు ఇచ్చారని పేర్కొన్నారు. దేశం మొత్తం అలాగే చెస్తారని తెలి పారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ను కాంగ్రెస్ మోసం చేసిందని , నేను ఇచ్చిన మాట పూర్తి చేస్తానని చెప్పారు. కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీల కు ఇవ్వాల్సిన రిజర్వేషన్లు ముస్లీంలకు ఇస్తారని కర్ణాటకలో బీసీ, ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లు ముస్లీం లకు ఇచ్చారని తెలిపారు. కాంగ్రెస్ బీసీ, ఎస్సీ, ఎస్టీలల రిజర్వేషన్లు ముస్లీంలకు ఇవ్వాలని చూస్తుందని కానీ మాదిగలకు ఇవ్వడం లేదన్నారు. మంద కృష్ణ మాదిగకు ఇచ్చిన మాట మర్చిపోలేదని తెలిపారు. సమ్మక్క సారక్క గిరిజన యూనివర్సిటీ ని ఎత్తేయాలని కాంగ్రెస్ చేస్తుందని చెప్పారు. దళిత ముఖ్యమంత్రి చేస్తానని చెప్పి కేసీఆర్ మోసం చేశాడని అన్నారు. అదివాసీ మహిళ ద్రౌపతి ముర్మ్‌ని రాష్ట్రపతి చేస్తే కాంగ్రెస్ కు నచ్చలేదని తెలిపారు. రాహుల్ నన్ను తిడితే కోసం రాదు కానీ ప్రజల చర్మం , రంగు గురించి మాట్లాడితే కోపం వస్తుందని చెప్పారు. చర్మం, రంగు ను పట్టి విలువ ఇస్తున్నా రాకుమారుడు రాహుల్ అన్నారు. చర్మం , రంగును బట్టి విలువ ఇస్తారా మీరే చెప్పాలని ప్రశ్నించారు. పసుపు రైతుల కోసం బోర్డు ఏర్పాటు చేశామని, రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ తెరిపించామన్నారు. మే 13న మీరు వేసే ఓటు తెలంగాణ కు నష్టం కలిగించే వారికి జవాబు అని, ఆరూరి రమేష్ కు, సీతారాం నాయక్ కు మీరు వేసే ఓటు వికసిత్ తెలంగాణ కు వేసినట్టు అని ప్రధాని మోదీ అన్నారు. బిజేపి ఎంపి అభ్యర్థి ఆరూరి రమే ష్ మాట్లాడారు. కార్యక్రమంలో బిజేపి నేతలు పాల్గొన్నారు.










# బలరాం నాయక్ గెలుపు కోసం విస్తృత ప్రచారం



కేసముద్రం, మే 8, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ బుధవారం సప్పిడి గుట్ట తండ గ్రామపంచాయతీ పరిధిలో మాన్సింగ్ తండ , సప్పిడి గుట్ట తండా, జంగమయ్య బోడు తండా లలో గ్రామ పార్టీ అధ్యక్షుడు భానోత్ రవి నాయక్ ఆధ్వర్యంలో ఇంటింట ఎన్నికల ప్రచార నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి పాల్గొని ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ ఐదు గ్యారంటీలను వివరిస్తూ చేతి గుర్తుపై ఓటు వేసి బలరాం నాయక్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు.ఈ సందర్భంగా అంబటి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను మూడు నెలల లో నిలబెట్టుకోవడం జరిగిందని, అదేవిధంగా ఆగస్టు 15 లోపు రెండు లక్షల రుణమాఫీని చేయడం జరుగుతుందని అన్నారు.ఇందిరమ్మ ఇండ్లను కూడా మంజూరు చేయడం జరుగుతుందని, కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ అని, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కుల గణన చేపట్టి జనాభా లెక్కల ప్రకారం గా రిజర్వేషన్లను కల్పించడం జరుగుతుందని,ప్రతి పేద మహిళకు సంవత్సరానికి లక్ష రూపాయలు వారి అకౌంట్లో జమ చేయడం జరుగుతుందని, చదువుకునే విద్యార్థులకు సంవత్సరానికి లక్ష రూపాయలు వారి ఎకౌంట్లో జమ చేయడం జరుగుతుం దని,ఉపాధి హామీ చేసే కూలీలకు ప్రతిరోజు 400 రూపాయలు కనీస వేతనం వచ్చే విధంగా గ్యారెంటీ ఇవ్వడం జరిగిందని, స్వామినాథన్ కమిషన్ ఆధారంగా కనీస మద్దతు ధర కి చట్టపరమైన హోదాను కల్పించి రైతుకు న్యాయం చేసే విధంగా, రుణమాఫీని చేసే విధంగా కాంగ్రెస్ గ్యారంటీలను ప్రకటించడం జరిగిందని మహేందర్ రెడ్డి తెలిపారు. బిఆర్ఎస్, బిజెపిలు అధికారంలో ఉన్నప్పుడు రైతులను ,కూలీలను, విద్యార్థులను పట్టించుకోకుండా ఈరోజు కల్లబొల్లి మాటలు చెబుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత హామీలు అమలుపరచలేదని సభలలో చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు.10 సంవత్సరాలు కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో బిఆర్ఎస్ అధికారంలో ఉండి పథకాలన్నీ అమలు చేయకుండా మూడు నెలల కాలంలో పథకాలను అమలు చేయడం లేదని ఆ పార్టీలు కాంగ్రెస్ పార్టీ ని విమర్శించడం సిగ్గుచేటు అన్నారు. లక్షల కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన కాళేశ్వరం , సుందిళ్ల, మేడిగడ్డ ప్రాజెక్టులు పిల్లర్లు కుంగిపోయి ప్రాజెక్టు కొట్టుకుపోయే దశలో నీటి రంగ నిపుణులు ప్రాజెక్టులో ఉన్న నీటిని ఖాళీ చేయాలని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందే ఖాళీ చేయించడం జరిగిందని, ఈ పాపం బిఆర్ఎస్ పార్టీది కాదా అని మహేందర్ రెడ్డి ప్రశ్నించారు. ప్రజలందరూ నిజాన్ని గ్రహించి కాంగ్రెస్ పార్టీని మరొకసారి ఆదరించి చేతి గుర్తుపై ఓటు వేయాలని డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి కోరారు. ప్రచార కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బానోతు బద్రు నాయక్, లచ్చిరాం, కళ్లెం శ్రీనివాస్ రెడ్డి,సామ సుధాకర్ రెడ్డి, బానోత్ రవీందర్, జాటోత్ రాగ్య, వాల్,రాం, బాలు నాయక్, జాటోత్ కిషన్, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలోని పేదలకు మేలు

### కాంగ్రెస్ నాయకులు వీసారపు శ్రీపాల్ రెడ్డి



మరిపెడ, మే 08,మేజర్ న్యూస్(సూర్య):బడుగు బలహీన వర్గాల కోసమే కాంగ్రెస్ పార్టీ పుట్టిందని కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతమే పేద ప్రజలకు అండగా ఉంటుందని మరిపెడ కాంగ్రెస్ పార్టీ నాయకులు విసారపు శ్రీపాల్ రెడ్డి అన్నారు. బుధవారం అయిన మరిపెడ మున్సిపాలిటీ 9వ వార్డులోని ఇంటింట విస్తృత ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదలకు మేలు జరుగుతుందన్నారు.రాష్ట్రంలోని అమలవుతున్న ప్రజాపాలన చూసి ఓటు వేయాలని,ఈ ఎన్నికల్లో మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో అలువాల ఉప్పలయ్య,ప్రజా పతి, పాష, దుగుంట్ల వెంకన్న,యాకూబ్ పాషా ఉపేందర్,వెంకన్న, సోమన్న,రాజు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మతిస్థిమితం కోల్పోయిన మహిళ ఆత్మహత్య

### గణప సముద్రం సరస్సు వద్ద ఘటన

### సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఎస్ఐ





గణపురం మే 08 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండల కేంద్రానికి చెందిన మామిండ్ల లీలా (56) మతి స్థిమితం కోల్పోయి బుధవారం మండల కేంద్రంలోని గణపసముద్రం సరస్సులో మునిగి ఆత్మహత్యకు పాల్పడింది. స్థానిక ఎస్ఐ మచ్చా సాంబమూర్తి కథనం ప్రకారం మం డల కేంద్రానికి చెందిన మామిండ్ల లీల (56) మృతదేహం బధవారం స్థానిక గణప సముద్రం చెరువులో తేలియాడు తుండటంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాన్ని చెరువులో నుంచి బయటకు తీయడం జరిగిందని పూర్తి విచారణ చేపట్టగా మృతురాలు కొద్ది రోజులుగా మతిస్థిమితం కోల్పోగా ..చికిత్స పొందుతున్నట్లు తెలిసిందనీ ఆయన తెలిపారు. మృతురాలి భర్త మామిండ్ల మల్లికార్జున్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మచ్చా సాంబమూర్తి తెలిపారు. మృతురాలు లీలకు ఒక కుమారుడు కూతురు ఉన్నారు.

# కవితమ్మ గెలుపే బారాస శ్రేణుల లక్ష్యం

### ఎంపీపీ ఓలం చంద్రమోహన్

### ఇంటింట విస్తృత ఎన్నికల ప్రచారం

### ఈ.వి.ఎం నమూనాతో ఓటర్లకు అవగాహన

కేసముద్రం, మే 8 ,మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ పార్లమెంట్ బారాస ఎంపీ అభ్యర్థి మాలోత్ కవితమ్మ గెలుపే బారాస శ్రేణుల లక్ష్యం అని ఎంపీపీ ఓలం చంద్రమోహన్ అన్నారు. బుధవారం పార్టీ టౌన్ అధ్యక్షులు గుగులోత్ వీరు నాయక్ ఆధ్వర్యంలో ఎంపీ అభ్యర్థి కవిత గెలుపే లక్ష్యంగా బారాస శ్రేణులు కేసముద్రం స్టేషన్ లో ఇంటింట విస్తృత ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీపీ ఓలం చంద్రమోహన్,జడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, జిల్లా నాయకులు నీలం దుర్గేష్ బారాస శ్రేణులతో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొని కారు గుర్తుపై ఓటు వేసి ఎంపీ అభ్యర్థి కవితను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కేసముద్రం పట్టణ మాజీ అధ్యక్షులు ముత్యాల శివకుమార్,నల్ల కిరణ్ కుమార్,గుంజ పొడుగు కొమ్మన్న,మండల ఉపాధ్యక్షులు రేణిగుంట్ల సుధాకర్,



మాజీ వార్డు సభ్యులు నర్సింగం వెంకటేశ్వర్లు,దొనపర్తి లలిత, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్, గుల్లపల్లి రాజేష్,గొట్టం లక్ష్మణ్,మిట్టగడుపుల మహేందర్,తారాసింగ్ తో పాటు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మల్బరీ తోటలు, పట్టుపురుగుల కేంద్రం సందర్శన



కేసముద్రం,మే 8,మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని ధన్నసరి గ్రామంలో ఏర్పాటు చేసిన పట్టుపురుగుల కేంద్రాన్ని జెడి లత జాయింట్ డైరెక్టర్ ఆఫ్ సెరికల్చర్ అనసూయ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సాంకేతిక ఆధారిత సూచనలు చేయడంతో పాటు కొత్త గా సెరికల్చర్ సాగు చేయు రైతుల వివరాలు తీసుకోవాలని సంబధిత సెరికల్చర్ అధికారులకు తెలిపారు. అనంతరం కేసముద్రం గ్రామం లో మల్బరీ షెడ్లు పరిశీలించారు. పెనుగొండ గ్రామంలో సెరికల్చర్ నిర్వహిస్తున్న రైతులతో మాట్లాడి తగు సూచనలు చేశారు.అనంతరం నెల్లికుదురు మండలంలో మహిళా గ్రూపు సభ్యులతో సమావేశం నిర్వహించి సెరికల్చర్ సాగు గురించి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దయాకర్ రావు అసిస్టెంట్ డైరెక్టర్, రైతు పార్థసారథి రెడ్డి, రాజు, రాము, సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### తొర్రూర్ పట్టణం 14వ వార్డులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో

## కడియం కావ్య గెలుపు కోరుతూ ప్రచారం



తొర్రూర్ మే 8 మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య గెలుపు కోసం తొర్రూరు పట్టణం లో 14వ వార్డు లో కాంగ్రెస్ నాయకులు పట్టణ కేంద్రంలోని 14వ వార్డులో ఇంటింటా ప్రచారం చేపట్టారు.ఈ సందర్భంగా తొ ర్రూరు పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్ మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే పేదలకు న్యాయం జరుగుతుం దన్నారు రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేయడమే లక్ష్యంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుల పనిచేయాలని,కాంగ్రెస్ పార్టీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్యను అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో మామిడాల తిరుప తిరెడ్డి తొర్రూర్ మున్సిపాలిటీ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డి మాజీ సర్పంచులు పెదగాని సోమయ్య చాపల బాపురెడ్డి రఘునాథ రెడ్డి సురేందర్ రెడ్డి పనికిర రమేష్ పుట్టరాజు ఆదిత్య రవి అమల లేతకుల సాయిరెడ్డి కుమార్ శ్రీను లలిత శ్రీలత అనిత మహేశ్వరీ యశోద రాణి సుధాకర్ ఉపేందర్ ఉప్పలమ్మ కవిత తదితరులు పాల్గొన్నారు.

## కారు గుర్తుకు ఓటు వేసి కవితమ్మని గెలిపించండి

### మండల కో ఆప్షన్స్ సభ్యులు ఎండి రహీం



గూడూరు 8 మేజర్ న్యూస్ (సూర్య): కారు గుర్తుకు ఓటు వేసి కవితమ్మని గెలిపించాలని మండల కోసం సభ్యులు ఎండి రహీం అన్నారు ఎంపీ ఎలక్షన్ల నేపథ్యంలో బుధవారం రోజున బారాస మండల పో ఆప్షన్ సభ్యులు ఎం డి రహీం ఆధ్వర్యంలో బారాస మండల నాయకులతో కలిసి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ చంద్రు గూడెం లలో తిరుగుతూ కారు గుర్తుకు ఓటేసి కవితమ్మను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో భూక్య సురేష్ కే వేణుమాధవ్ తండ శ్రీహరి బోడ వెంకన్నమండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు,

## ఆదర్శనగర్‌లో ఇంటింటికి బొట్టు కార్యక్రమం



గీసుగొండ మే8 మేజర్ న్యూస్ సూర్య : వరంగల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యను గెలిపించాలని కోరుతూ ఆదర్శనగర్ 17వ డివిజన్ లో గ్రామపార్టీ అధ్యక్షులు రావుల యాదగిరి ఆధ్వర్యంలో మహిళలల తో కలసి ఇంటింటికి బొట్టు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా మహిళలు ప్రతి ఇంటికి వెళ్లి మహిళలకు బొట్టు పెట్టి కడియం కావ్యకు ఓటు వేయాలని కోరారు. ఈ సంద ర్భంగా రావుల యాదగిరి మాట్లాడుతూ దేశంలో కాంగ్రెస్ ప్రభు త్వం వస్తే ప్రజల కష్టాలు తీరుతాయని, అభివృద్ధిలో ముందుకు పోతామని అన్నారు.కడియం కావ్య కు అత్యధిక మెజార్టీ ఇచ్చి రాహుల్ గాంధీ ని ప్రధాని చేయాలని అన్నారు.కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎండి సలీం , వడ్డే కోటేశ్వర్ ,చింతం శంకర్, యుగంధర్ మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జిల్లా స్థాయి దోస్త్ హెల్ప్ లైన్ సెంటర్ ప్రారంభం

ములుగు, సూర్యప్రతినిధి మే 8 (మేజర్ న్యూస్): ప్రభుత్వ డిగ్రీ కళాశాల ములుగులో జిల్లా స్థాయి దోస్త్ హెల్ప్ లైన్ సెంటర్ ను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కొప్పుల మల్లేశం బుధవారం ప్రారంభించారు. డిగ్రీలో ప్రవేశానికి దోస్త్ కు సంబంధించి ఏమైనా సాంకేతిక సమస్యలు తలెత్తితే విద్యార్థులు కళాశాల దోస్త్ హెల్ప్లైన్ సెంటర్ కు వచ్చి పరిష్కారం పొందే అవకాశం ఉందన్నారు. విద్యార్థులకు దోస్త్ రిజిస్ట్రేషన్ కూడా చేయబడునని గత శుక్రవారం రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి బుర్ర వెంకటేశం, రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి డిగ్రీలో ప్రవేశానికై దోస్త్ నోటిఫికేషన్ ను విడుదల చేయడమైనది. ఈ జిల్లా స్థాయి దోస్త్ హెల్ప్ లైన్ సెంటర్ కు కళాశాల అర్థశాస్త్ర అధ్యాపకుడు యం వెంకన్న- కోఆర్డినేటర్ గా 9912129128, టి. శ్రీను టెక్నికల్ అసిస్టెంట్ గా 9963311952, హట్కర్ రమేష్ సపోర్టింగ్ స్టాఫ్ గా 9550965334 వ్యవహరిస్తారు. విద్యార్థులకు ఎటువంటి సమస్యలు వచ్చిన కళాశాలకు విచ్చేసి వీరిని సంప్రదించవచ్చని ములుగు జిల్లా విద్యార్థులు ఈ సదావకాశాన్ని వినియోగించు కోవాల్సిందిగా ప్రిన్సిపల్ పేర్కొన్నారు. మొదటి విడత రిజిస్ట్రేషన్ కొరకు రూపాయలు 200/-, రెండవ, మూడవ విడతలో రిజిస్ట్రేషన్ కొరకు రూపాయలు 400/- రిజిస్ట్రేషన్ ఫీజు ఆన్లైన్లో చెల్లించవలసి ఉంటుంది. డిగ్రీలో ప్రవేశానికి దోస్త్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి ఆధార్ కార్డు, ఆధార్ తో లింక్ అయిన మొబైల్ నెంబర్, కలర్ ఫోటో, సంతకం, ఎస్ఎస్సి మెమో, ఇంటర్ మెమో, రిజల్ట్ ప్రింట్, 6 నుండి ఇంటర్ వరకు స్టడీ సర్టిఫికెట్స్, ఇంటర్ తర్వాత గ్యాప్ ఉంటే గ్యాప్ సర్టిఫికెట్, కుల, ఆదాయ, ధ్రువీకరణ పత్రాలు సమర్పించాలని కోరారు. విద్యార్థులకు మూడు విడతల్లో ప్రవేశాల ప్రక్రియ ఉంటుంది. ఆరవ తేదీ నుండి ఈ నెల 25వ తేదీ వరకు మొదటి విడత రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. వీరికి జూన్ 3 తేదీన తొలి జాబితాలో




సీట్లు కేటాయించబడుతుంది. రెండవ విడత రిజిస్ట్రేషన్లు జూన్ 4 నుండి జూన్ 13వ తేదీ వరకు చేసుకోవచ్చు. వీరికి రెండవ జాబితాలో జూన్ 18వ తేదీన సీటు కేటాయించబడును. అదేవిధంగా మూడో విడత రిజిస్ట్రేషన్ జూన్ 19 నుండి జూన్ 25 మధ్యన చేసుకోవలసి ఉంటుంది. వీరికి జూన్ 29వ తేదీన మూడవ జాబితాలో సీట్లు కేటాయించబడుతుంది. దోస్త్ ద్వారా సీట్లు పొందిన విద్యార్థులకు జూలై 8వ తేదీ నుండి తరగతులు ప్రారంభమవుతాయని ప్రిన్సిపల్ పేర్కొన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రజనీలత, అధ్యాపకులు ఎం వెంకన్న, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ ఉదయశ్రీ, డాక్టర్ శంకర్, డాక్టర్ విజిత, టి. శ్రీను, మహమ్మద్ మౌలానా, హెచ్.రమేష్, ఎస్. రమేష్, రామచంద్రం, లక్ష్మి, షరీఫా తదితరులు పాల్గొన్నారు.

# బలరాం నాయక్ విజయమే లక్ష్యంగా విస్తృత ప్రచారం



కేసముద్రం, మే 8 ,మేజర్ న్యూస్ (సూర్య): మానుకోట పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ విజయమే లక్ష్యంగా మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, టౌన్ అధ్యక్షులు రావుల మురళి, కేసముద్రం స్టేషన్ మాజీ సర్పంచ్ డాక్టర్ అల్లం రమ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో విస్తృత ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. బుధవారం కేసముద్రం పట్టణ పరిధిలోని కట్టు కాల్వ, గిర్ని తండ, మార్కెట్ రోడ్ లో ఇంటింట ఎన్నికల ప్రచారం నిర్వహించి ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ నమూనా చూపిస్తూ చేతి గుర్తుపై ఓటు వేసి బలరాం నాయక్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

ఈ కార్యక్రమంలో మండల కోశాధికారి చిదురాల వసంత్ రావు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు వోలం రమేష్, కేసముద్రం స్టేషన్ మాజీ సర్పంచ్ బట్టు శ్రీనివాస్, మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్, యూత్ కాంగ్రెస్ నియోజవ ర్గ ఉపాధ్యక్షుడు అల్లం గణేష్,మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండీ.రఫీ ఖాన్,బ్లాక్ కాంగ్రెస్ కోశాధికారి ఎండీ తాజొద్దీన్,పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండీ. రషీద్ ఖాన్, అవును ప్రధాన కార్యదర్శి ఎండీ. నవాజ్ అహ్మద్,టౌన్ కోశాధికారి వెలిశాల కమల్,అల్లం నిరంజన్, బోడ విక్కి, బాదావత్ సుమన్,బనిశెట్టి వెంకటేష్, సామల నరసయ్య,తరాల సుధాకర్,ఎండీ అలీమ్, పర్కాల కుమార్, బాల, హనుమ,ఎండీ సమీర్, చేడుపేల్లి యెలెందర్,ఆగే చిన్న వెంకన్న, మామిడిచెట్టి మల్లయ్య, రామచందర్, బధ్య,రామచంద్రు,యాస మురళీ, ఆగే శ్రీను,పిల్లి రమేష్,ఎండీ నురోదిన్, మాద రమేష్,కాట్రేవుల సతీశ్,ముల్క వెంకన్న, సుందర్ వెంకన్న, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌ను గెలిపించండి సుదీర్‌కుమార్‌ను ఆదరించండి

### పార్లమెంటులో తెలంగాణ వాణి

### వినిపించా లంటే కారు గుర్తుకు ఓటు వేయండి

### హామీలు అమలు కావాలంటే బి.ఆర్.ఎస్ ను గెలిపించండ

### కే.సి.ఆర్. దయాకర్ రావు నాయకత్వం తెలంగాణకు కావాలి

### భారత రాష్ట్ర సమితి నాయకులు.. చకిలేల..మణిరాజ్

తొర్రూరు మే 08 మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూర్ భారత రాష్ట్ర సమితి నాయకులు చకిలేల. మణిరాజ్ మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్ ఎన్నికలలో పాలకుర్తి నియోజకవర్గం నుండి వరంగల్ పార్లమెంట్ భారత రాష్ట్ర సమితి అభ్యర్థి డాక్టర్.మారేపల్లి సుధీర్ కుమార్ కు పాలకుర్తి ప్రజలు కార్ గుర్తుపై ఓటు వేసి భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు పాలకుర్తి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అధ్యక్షతన వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ ను గెలిపించాలని, పార్లమెంట్లో తెలంగాణ వాణి వినిపించాలంటే భారత రాష్ట్ర సమితి అభ్యర్థులను గెలిపించాలని, కాంగ్రెస్ పార్టీ



మోసపూరిత హామీలను తెలం గాణ ప్రజలకు ఇచ్చి అధికారం లోకి వచ్చిందని, తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు పథకాలలో ఒక్క పథకం ఆర్టిసి పథకం తప్ప 5 పథకాల లో మహిళలకు 2500 రాలే, 500 కు గ్యాస్ ఇవ్వట్లేదు, రైతుబంధు లేదు, దళిత బంధు లేదు, వృద్ధాప్య పింఛన్ 4000 ఇస్తామని ఈరోజు వరకు ఇవ్వట్లేదు, రైతులకు రుణమాఫీ రెండు లక్షలు జరగలేదు, గృహలక్ష్మి పథకం అమలు కాలేదని, ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రాష్ట్రంలో నిలదీసి నిక్కచ్చిగా అడగాలంటే పార్లమెంట్ ఎన్నికలలో ప్రజలు భారత రాష్ట్ర సమితిని ఆదరించాలని కారు గుర్తుకు ఓటు వేసి మారేపల్లి సుధీర్ కుమార్ ను అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరినారు.



## ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ మండలవర్కింగ్ ప్రెసిడెంట్ మౌనేందర్

నెల్లికుదురుమే 8 మేజర్ న్యూస్ (సూర్య) పార్లమెంటు ఎన్నికలు దగ్గర పడుతున్నకోద్ది ముమ్మరంగా ఎన్నికల ప్రచారాలు ప్రజల లోకి తీసుకెళ్తున్నామనికాంగ్రెస్ మండలవర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మరి కుంట్ల మౌనేందర్ అన్నారు.బుధవారం మండల కేంద్రంలో గడపగడపకు వెళ్లి కాంగ్రెస్ గ్యారంటీలను వివరిస్తూప్రజలలో చైతన్యాన్ని కలిగిస్తూహస్తం గుర్తుకే ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూప్రజల కష్టాలలో తోడు ఉండే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని,గత పాలనలో దొరల రాజకీయంతో ప్రజలందరూ కష్టాలు ఎదుర్కొన్నారని ,కాంగ్రెస్ ప్రభుత్వంలో కష్టాలు తీరిప్రతి ఒక్కరూ సంతోషంగా ఉంటారని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు రత్నపురం యాకయ్య,కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు సలుగు పూర్ణచందర్, నాయకులుహెచ్ మల్లేష్,ఆకుల కొమరయ్య,డాక్టర్ వెంకన్న,ఆకుల నరసయ్య,పులిసాంబయ్య,వెంకట్ రెడ్డితదితరులు ఉన్నారు.

## నేటి బి.ఆర్.ఎస్ సమావేశానికి తరలిరండి

### పసుల రాజేందర్ గ్రామ పార్టీ అధ్యక్షుడు



గీసుగొండ మే8 మేజర్ న్యూస్ సూర్య :మండలంలోని కొనాయమాకులలోని పిడిఆర్ గార్డెన్ లో నేడు జరగనున్న బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశానికి కార్యకర్తలు అభిమానులు తరలి రావాలని గ్రామ పార్టీ అధ్యక్షుడు పసుల రాజేందర్ పిలుపునిచ్చారు. ముఖ్య అతిథిగా శాసనమండలి ఉపసభాపతి బండా ప్రకాష్ , పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, వరంగల్ ఎంపీ అభ్యర్థి మారేపల్లి సుధీర్ కుమార్ హాజరవుతారని ఆయన తెలిపారు. పార్టీ కార్యకర్తలు ,ఎంపీటీసీలు, సర్పంచులు ,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పెద్ద ఎత్తున హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## దేశాన్ని అభివృద్ధి చేసే సత్తా కాంగ్రెస్ పార్టీకే ఉంది

### వేమునూరి ప్రభాకర్ రెడ్డి



కాటారం, మే 08, మేజర్ సూర్య న్యూస్: దేశాన్ని అభివృద్ధి చేసే సత్తా ఒక కాంగ్రెస్ పార్టీకి ఉందని కాటారం మండల అధ్యక్షు లు వేమునూరి ప్రభాకర్ రెడ్డి అన్నారు, జాదురావుపేట, గూడూ రు, రఘు పెల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ 10 సంవత్సరాలగా అటు దేశాన్ని బిజెపి దోచుకుంటే ఇటు తెలంగాణ రాష్ట్రాన్ని బిఆర్ఎస్ దోచుకుందన్నారు. తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు విజయవంతంగా ముందుకు సాగుతుందని, అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ పార్టీ నెరవేస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వంశీకృష్ణను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఆత్మకూరి రాజయ్య యాదవ్, బాసాని రఘువీర్, మజీద్, కోడి రవికుమార్, బండం వసంత రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గద్దల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలి

### ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ తోటపల్లి ప్రశాంత్ రెడ్డి



కాటారం, మే 08, మేజర్ సూర్య న్యూస్: కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ తోటపల్లి ప్రశాంత్ రెడ్డి అన్నారు. బుధవారం మండల లోని పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 12 కొనుగోలు కేంద్రాల్లోని హమాలీలతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హమాలీలు సరిపడా అందుబాటులో ఉండాలని సూచించారు. కేంద్రాలకు చేరుకున్న వడ్లను ఎప్పటికప్పుడు లోడ్ చేసి పంపించాలని సూచించారు. వాతావరణం లో వస్తున్న మార్పుల దృశ్య రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా పనులను వేగిరంగా చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ దబ్బేట స్వామి, డైరెక్టర్ దంద్రు రాజయ్య, సిఈఓ ఎడ్ల సతీష్, హమాలి మేస్త్రీలు లింగయ్య, బుచ్చయ్య, మల్లయ్య, సమ్మయ్య, శ్రీనివాస్, రాజేందర్, సత్యం పాల్గొన్నారు.

## సిపిఎస్ రద్దే మా ప్రధాన డిమాండ్

### టిఎస్ యూ.టి.ఎఫ్ డిమాండ్





డోర్నకల్ మే 08 మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణరాష్ట్ర 2 వ పి.ఆర్.సి కమిటీ సిఫారసులలో సిపిఎస్ రద్దు ప్రధాన అంశం కావాలని టీఎస్ యు.టి.ఎఫ్ డోర్నకల్ మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు అబ్దుల్ అజీజ్ ,శివప్రసాద్ డిమాండ్ చేశారు. బుధవారం డోర్నకల్ మండలకేంద్రంలోని సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు చేసి సమస్యలు సాధించుకున్న ఏకైక సంఘం టిఎస్ యు.టి.ఎఫ్ అన్నారు.నేడు కూడా సిపిఎస్ రద్దు కోసం మొదటినుంచి పోరాటాలు చేస్తూ పాలకులు ఎన్నోమార్లు ఉక్కుపాదం మోపి మా ఉద్యమాలను అణిచివేసిన నాటి అప్రెంటిషిప్ విధానాన్ని రద్దు చేసేంతవరకు పోరాటాలు చేసింది యుటిఎఫ్ అన్నారు.అదేవిధంగా సిపిఎస్ రద్దు కోసం ఎన్నో రోజులుగా చేస్తున్న పోరాటాలకు నేటి ప్రభుత్వం సిపిఎస్ రద్దు చేస్తానని హామీతో అధికారం లోకి వచ్చిందన్నారు. అందు వల్ల ఈ పి.ఆర్.సి కమిటీ లో సిపిఎస్ ఇది ప్రధాన అంశంకావాలని అన్ని సంఘాల నాయకులు ఈ సమస్య పరిష్కారం చేసేవిధంగా కృషి చేయాలన్నారు.ఆయా సంఘాల్లో ఉన్న సిపిఎస్ ఉద్యోగులు,ఉపాధ్యాయులు వారివారి సంఘాలను డిమాండ్ చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఈ సమావేశంలో సీనియర్ నాయకులు నాయకులు కాసు.మారెడ్డి, డేవిడ్,నాగరాజు,తుమ్మ. వెంకటప్పయ్య,నిజామియా, ఆమీన్,బుచ్చయ్య,అమీనా రాములు సీతారాములు, రేణుక, రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీల మద్దతు కాంగ్రెస్ పార్టీకే : కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్ అజీజ్



కాటారం, మే 08, మేజర్ సూర్య న్యూస్: మైనారిటీల మద్దతు కాంగ్రెస్ పార్టీకే నాని కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్ అజిత్ అన్నారు. కాటారం మండలం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న మత గురువులు, ఇమామ్లు, ఓలమాలు అందరూ కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలుపుతూ ఏకతాటిగా తీర్మానం చేసినట్లు తెలిపారు. కాటారం సబ్ డివిజన్ లో ఉన్న మైనార్టీ సోదరులు మత పెద్దల నిర్ణయం మేరకు పనిచేయాలని సూచించారు.ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. బిఆర్ఎస్ కు ఓటు వేస్తే బిజెపికి ఓటు వేసినట్లు తెలుస్తోంది అన్నారు. గతంలో బిజెపి ప్రభుత్వం పార్లమెంట్ లో ప్రవేశ పెట్టిన అనేక బిల్లులకు బి ఆర్ ఎస్ పార్టీ మద్దతు తెలిపిందని అన్నారు. మైనార్టీలు, దళితులు, ఎస్సీ ,ఎస్టీలు అందరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించాలని అబ్దుల్ అజిత్ కోరారు



# బలరాముని గెలుపే లక్ష్యంగా గూడూరులో విస్తృత ప్రచారం

### గడపగడపకు ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ శ్రేణులు



గూడూరు మే 8 మేజర్ న్యూస్ (సూర్య): ఎంపీ ఎలక్షన్ల నేపథ్యంలో బుధవారం రోజున మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మండల కేంద్రంలోని గొల్లగూడెం చిట్యాల గడ్డ గూడూరు లలో ప్రతి గడపగడపకు వెళ్తూ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ హస్తం గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని విస్తృతంగా ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో సంపత్ చంటి స్వామి సురేందర్ మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు సయ్యద్ మండల శ్రీనివాస్ మండల ఉపేందర్ వెంకన్న గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గూడూరులో జోరుగా కాంగ్రెస్ ప్రచారం



గూడూరు మే 8 మేజర్ న్యూస్ (సూర్య): మండల కేంద్రంలోని చంద్రు గూడెం లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి ఆధ్వర్యంలో బుధవారం రోజున గడపగడపకు తిరుగుతూ పార్లమెంటు అభ్యర్థి శ్రీ పోరిక బలరాం నాయక్ ను భారీ మెజారిటీ గెలిపించాలని చంద్రు గూడెంలో ఇంటింటికి తిరుగుతూ నాలుగో నెంబర్ మీద చేతి గుర్తు ఓటు వేసి మెజార్టీ ఇవ్వాలని ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ను నా వత్ రాద మండల సమన్వయ కమిటీ సభ్యుడు కన్నబోయిన వెంకన్న టౌను ప్రధాన కార్యదర్శి బూత్ కన్వీనర్ దోమ ఉపేందర్ బూత్ కన్వీనర్ పతం వెంకన్న గోన శోభన్ బంజరబోయిన శ్రీనివాస్ మండల సీనియర్ నాయకులు కోర కుమారస్వామి గుండె కిషన్ గుండు రాములు బానోతు లాలు మండల నాయకులు తండ ఏకాంబరం కుమార్ స్వామి పెసర శివ హెచ్ శివ ఓగ్గుల విజయ్ పత్యం ఉపేందర్ గుణమాల ఎల్లయ్య గుండ గాని వెంకన్న యువ నాయకులు బండారి యుగంధర్ మునేష్ మందుల ప్రవీణ్ దానబోయిన మధు అమరేందర్ బందెల అనిల్ అరవింద్ ప్రశాంత్ మూడుమహేష్ దారావత్ రమేష్ సుధాకర్ శీను తదితరులు పాల్గొన్నారు.



## బలరాం నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందాం

### మాజీ ఉపసర్పంచ్ బానోతు వెంకన్న



కేసముద్రం, మే 8 ,మేజర్ న్యూస్ (సూర్య): మానుకోట పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ను భారీ మెజార్టీతో గెలిపించుకుందాం అని దన్నసరి గ్రామ మాజీ ఉపసర్పంచ్ బానోత్ వెంకన్న అన్నారు.బలరాం నాయక్ గెలుపే లక్ష్యంగా మాజీ ఉప సర్పంచ్ వెంకన్న, గ్రామ పార్టీ అధ్యక్షులు సురేష్ ఆధ్వర్యంలో బుధవారం గ్రామంలో ఇంటింట ఎన్నికల ప్రచారం నిర్వహించి చేతి గుర్తుపై ఓటు వేసి బలరాం నాయక్ ను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కొండా సురేష్, వార్డ్ మెంబెర్ నరేందర్ రెడ్డి, నర్సిరెడ్డి,యాదగిరి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్, శ్రీనాథ్,నాగిరెడ్డి , పింగిలి రవీందర్, మోహన్ రెడ్డి,తరుణ్ నాయక్,మల్లీ సుధాకర్,మహేష్, బోడ బాలు, బానోత్ వీరు,నర్రా అశోక్, మునేష, సన్నీ, అరవింద్, తేజవత్ మహేష్, రాకేష్,దుర్గా ప్రసాద్,సేవల్, తరుణ్, పవన్, అఖిల్ చరణ్, కుమార్,విక్రమ్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## గరీబ్ నగర్‌లో ఇంటింటికి బొట్టు కార్యక్రమం



గీసుగొండ మే8 మేజర్ న్యూస్ సూర్య :పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు 16వ డివిజన్ గరీభ్ నగర్ లో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ నాయకులు దాసారపు సారన్న ఆధ్వర్యంలో 145 ,146 బూత్ కమిటీ మహిళలలు బొట్టు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇల్లులు తట్టి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు అభ్యర్థి కడియం కావ్య చేతి గుర్తుకు ఓటు వేయాలని తెలియజేస్తూ ,ఆరు గ్యారంటీ పథకాలను వివరించమని తెలిపారు.కార్యక్రమంలో గ్రామ కమిటీ నాయకులు చక్క రమేష్ ,ఏడాకుల మోహన్ రెడ్డి ,గొట్టిముక్కుల పరిపూర్ణ , తక్కల్లపల్లి రాజశేఖర్, శివరాత్రి పెద్ద వెంకన్న, గొర్రె కరుణాకర్ ,సూర జంపయ్య , చిన్న వెంకన్న, అలీమ్, కన్నెబోయిన రాజు, తక్కల్లపల్లి సంధ్యారాణి, లలిత, రమ , గౌతమి, పూలమ్మ పాల్గొన్నారు.

## కడియం కావ్యను గెలిపిస్తాం

### రాష్ట్ర రైతు సంగం నాయకులు ఎం.ఎ పాషా



గీసుగొండ మే8 మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం వరంగల్ జిల్లా సమితి సమావేశం చుక్క మౌలి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఎం.ఏ పాషా మాట్లాడుతూ రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బిజెపిని ఓడించాలని,భారతదేశంలో 540 రైతు సంఘాలు ఏకమై ఢిల్లీ సరిహద్దు ప్రాంతాల్లో ధర్నా చేసిన క్రమంలో 750 మంది రైతుల మరణానికి కారణమైన బీజేపీకి ఓటు వేయొద్దని అన్నారు.వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గంలో కడియం కావ్య చేతి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కోటసారయ్య ,చుక్క శోభ,వీరగోని ఉపేంద్ర,సారంపల్లి రత్నాకర్ ,మడ్డి రాజారాం తదితరులు పాల్గొన్నారు.

# అందరూ కలసిపోవాలి



### కాంగ్రెస్ జెండా మోసినవారికే పార్టీ లో ప్రాధాన్యత

### బి.ఆర్. ఎస్ ను కాళీ చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### పరకాల నుండి కావ్యకు 30వేల మెజారిటీ ఇస్తాం

### చేరికలపై అధిష్ఠానందే నిర్ణయం: ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

గీసుగొండ :మే8 మేజర్ న్యూస్ సూర్య: మండలం లోని కొనాయమాకుల లోని సదాశివ ఫంక్షన్ హాల్లో ఎంపీ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలతో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి కడియం కావ్య మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ జెండా ఎగిరిందని, ఇప్పుడు ఢిల్లీలో కాంగ్రెస్ జెండా ఎగురవేసి రాహుల్ గాంధీని ప్రధాని చేయాలని అన్నారు.మీ ఇంటి ఆడబిడ్డగా తనను భావించి ,ఆశీర్వదించి ఎంపీగా గెలిపించాలని కోరారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ రాజకీయాల్లో ఎప్పుడు ఎలాంటి మార్పులు జరుగుతాయో చెప్పలేమని, శత్రువు శత్రువు మిత్రులయే అవకాశాలు ఉంటాయని అన్నారు ,బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ లో చేరే నాయకుల పై ఆయన స్పందించారు.చేరికల విషయంలో అధిష్టానం నిర్ణయం తీసుకుందని ,చేరికలు అడ్డుకునే పరిస్థితి తన చేతుల్లో లేదని స్పష్టం చేశారు.ఏది ఏమైనా కాంగ్రెస్ పార్టీలో 10 సంవత్సరాలుగా జెండా మోసిన వారికి మొదటి ప్రాధాన్యత ఇస్తామని అన్నారు.నవంబర్ లో పార్టీ లో చేరిన వారికి రెండో ప్రాధాన్యత ,ప్రస్తుతం పార్టీలో చేరిన వారికి మూడో ప్రాధాన్యత ఇస్తామని రేవూరి ప్రకాష్ రెడ్డి తేల్చారు. కార్యకర్తలు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,ధైర్యాన్ని ఇచ్చారు. ఎంపీపీ సౌజన్య పై వచ్చిన ఆరోపణలు బాధాకరమని ఆమె తన వ్యక్తిత్వాన్ని నిర్ణయించు కోవడానికి కోటగండి మైసమ్మ వద్ద తడి బట్టలతో స్నానం చేసి కొబ్బరికాయ కొట్టి తను తప్పు చేయలేదని చెప్పారని అన్నారు.



బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని నిలువుగా ముంచిందని, బిఆర్ఎస్ పార్టీ కాళీ కావాలంటే చేరికలు అవసరమని అన్నారు.కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మోలుగూరి భిక్షపతి,పరకాల నియోజకవర్గ అధికార ప్రతినిధి చాడ కొమురారెడ్డి, ఎంపీపీ సౌజన్య,ఎంపీటీసీ కొమల,గ్రామ పార్టీ అధ్యక్షుడు ప్రవీణ్, నాయకులు దౌడు భారత్, రుద్ర ప్రసాద్ ,జావిద్, తదితరులు పాల్గొన్నారు

**బి.ఆర్.ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరికలపై స్థానిక నాయకుల అసహనం !**

గీసుగొండ మండలంలో బి ఆర్ ఎస్ నుండి నేడు పార్టీ లో చేరనున్న నాయకుల పై కాంగ్రెస్ నాయకుల్లో అసంతృప్తి నెలకొంది.వ్యక్తి గత అవసరాలకు పార్టీలు మారుతున్నారని ,పార్టీకి వ్యతిరేక కార్యకలాపాలు చేసినవారిని ఎలా చేర్చుకుంటాని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## కూల్డ్రింక్స్ ఎందుకు తాగకూడదంటే

వెంకటాపురం నూగూరు మే 8 మేజర్ న్యూస్ సూర్య: సమ్మర్ వచ్చిందంటే చాలు, కూల్డ్రింక్స్ సేల్స్ అమాంతం పెరిగిపోతాయి. దాహంగా ఉన్నప్పుడు నీళ్లకు బదులు కూల్డ్రింక్స్ తాగడాన్నే ఇష్టపడుతుంటారు చాలామంది. అంతేకాదు, కూల్డ్రింక్ బాటిళ్లు తెచ్చుకుని ఫ్రిజ్లో దాచుకునే వాళ్లూ ఉన్నారు. అయితే వీటికి అతిగా అలవాటు పడడం వల్ల బోలెడు నష్టాలున్నాంటున్నారు డాక్టర్లు. అసలు కూల్డ్రింక్స్ ఎందుకు తాగకూడదంటే.కార్బన్ డయాక్సైడ్తో నింపిన చల్లని కూల్డ్రింక్స్ తాగిన వెంటనే గొంతుకి హాయిగా ఉంటుంది. వెంటనే రిలీఫ్ వచ్చినట్టు అనిపిస్తుంది. కానీ, ఈ అలవాటు వల్ల రానురాను అనేకరకాల ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుంది.శరీరం నుంచి కార్బన్ను తీసివేయడమే కొన్ని అవయవాల ముఖ్యమైన పని అని మీకు తెలుసా? లివర్, ఊపిరితిత్తుల వంటి ఆర్గాన్స్ ప్రతిక్షణం శరీరం నుంచి కార్బన్ను ఫిల్టర్ చేస్తూ శరీరాన్ని నిరంతరం ఆరోగ్యంగా ఉంచేందుకు కష్టపడుతుంటాయి. కానీ, కూల్డ్రింక్స్ మోజుతో చాలామంది అదే కార్బన్ను శరీరంలోకి పంపిస్తుంటారు. దీనివల్ల శరీరానికి చాలా నష్టం జరుగుతుంది.కూల్డ్రింక్స్లో ఎక్కువశాతం కేలరీలు ఉంటాయి. వీటిని తాగడం అలవాటు చేసుకుంటే కొద్దిరోజుల్లోనే బరువు పెరుగుతారు. ఇందులో ఉండే హై షుగర్ కంటెంట్ వల్ల లివర్ పాడవుతుంది. క్రమంగా ఫ్యాట్ స్టోర్ అవ్వడం మొదలవుతుంది. అంతేకాదు కార్బొనేటెడ్ డ్రింక్స్ వల్ల డయాబెటిస్, బీపీ వంటివి కూడా వచ్చే అవకాశం ఉంది.దీని కూల్డ్రింక్స్లో ఉండే పాస్ఫరిక్ యాసిడ్ వల్ల అరుగుదల మందగిస్తుంది. రోజూ కూల్డ్రింక్స్ తాగేవాళ్లకు అజీర్తి, మలబద్ధకం వంటివి మొదలయ్యే అవకాశం ఉంది.కూల్డ్రింక్స్ తాగడం వల్ల బాడీ మెటబాలిజం తగ్గి ఇమ్యూనిటీ దెబ్బ తింటుంది. శరీరానికి ఇన్ఫెక్షన్లతో పోరాడే శక్తి తగ్గుతుంది.



తద్వారా తరచూ జలుబు, దగ్గు వంటివి వేధిస్తుంటాయి.కూల్డ్రింక్స్ తాగడం వల్ల లివ్వ అధిక భారం పడుతుంది. అంతేకాదు కూల్డ్రింక్స్లో ఉండే హై క్యాలరీల కారణంగా లివర్లో కొవ్వు పేరుకుపోతుంది. క్రమంగా ఇది ఫ్యాటీ లివర్ సమస్యకు దారి తీస్తుంది.కూల్డ్రింక్స్లో షుగర్స్, కార్బన్ డయాక్సైడ్తో పాటు కెఫీన్ కూడా ఉంటుంది. దీనివల్ల రక్తపోటు పెరిగే ప్రమాదముంది. ఇది గుండె సమస్యల ప్రమాదాన్ని పెంచుతుంది. దాహం తీరడం కోసం కూల్డ్రింక్స్ తారుతుంటారుచాలామంది. అయితే కూల్డ్రింక్స్ వల్ల శరీరం మరింత డీహైడ్రేట్ అవుతుంది. కార్బొనేటెడ్ డ్రింక్స్ వల్ల కిడ్నీలపై కూడా అదనపు భారం పడుతుంది.ఇక వీటితోపాటు కూల్డ్రింక్స్ వల్ల చిగుళ్ల సమస్యలు, దంతాలు పాడవ్వడం, ఎముకలు బలహీనపడడం, స్కిన్ సమస్యలు, మెదడు పనితీరు తగ్గడం వంటి రకరకాల ఇతర సైడ్ ఎఫెకట్స్ కూడా ఉన్నాయి.

# కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు

## కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే డా.రాంచంద్రునాయక్

మరిపెడ,మే 8,మేజర్ న్యూస్(సూర్య):కాంగ్రెస్ పేదల పక్షపాతి అని,నాటి నుంచి నేటి వరకు బడుగు బలహీన వర్గాలకు అన్ని విధాల చేయూతనందిస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ అని ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డా. రాంచంద్రు నాయక్ అన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలకు పథకాలు,సంక్షేమం అందుతా యన్న నమ్మకం, ప్రజల్లో పార్టీ పట్ల ఉన్న ఆదరణ చూసే బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి క్యూ కడుతున్నారన్నారు. బుధవారం మరిపెడ మండల కేంద్రం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండలంలోని తానంచర్ల, వీరారం,దుబ్బతండా, ఆనెపురం,వెంకటియతండా, జీన్యతండా,మూలమర్రి తండాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో తండాల్లో కొత్త పాత అంతా కలిసి సమిష్టిగా ప్రచారం కొనసాగించాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బూత్ ల వారీగా పార్టీని బలోపేతం చేసి అత్యధిక ఓట్లు పడేలా కృషి చేయాలన్నారు.పెద్ద చిన్న అన్న తేడా లేకుండా పార్టీని బలోపేతం చేస్తూ ప్రజల మన్ననలు పొందే నాయకులను వచ్చే స్థానిక ఎన్నికల్లో గుర్తింపు ఉంటుందన్నారు.అనంతరం పార్టీలో చేరిన తానంచర్ల బీఆర్ఎస్ ఎంపీటీసీ గుగులోత్ రమేష్,వీరారం డీఎస్ రవి,తోకబత్తిని చిన్ని, బానోత్ పాండునాయక్, సోమలక్ష్మి, జీన్యతండా వెంకన్న,మరో 20మంది కార్యకర్తలు,ఆయా గ్రామాల నుంచి కాంగ్రాస్ లో చేరారు. ఈ కార్యక్రమంలో



మండల అధ్యక్షులు పెండ్లి రఘువీరా రెడ్డి,పట్టణ అధ్యక్షుడు షేక్ తాజోద్దీన్, జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి,ఐలమల్లు, బోర గంగయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ రవి, మైనార్టీ నాయకులు షేక్ అఫ్జల్,మండల నాయకులు పాశం నరేష్ రెడ్డి,ఎన్.శ్రీకాంత్ రెడ్డి,అంజి,నర్సిరెడ్డి, నవీన్, తదితరులు పాల్గొన్నారు.




# ఓటు హక్కు వినియోగించుకోవడం ప్రతి ఓటరు సామాజిక బాధ్యత

## ఈనెల 10వ తేదీన జిల్లా వ్యాప్తంగా గ్రామ గ్రామాన వాడవాడల సుమారు 200 మందితో విస్తృతంగా స్వీప్ ప్రచార కార్యక్రమాలు

జనగామ అర్బన్, మే 08, మేజర్ న్యూస్: ఓటు హక్కు వినియోగించుకోవడం, వినియోగించుకునేలా ఓటర్లకు అవగాహన కల్పించడం ప్రతి ఒక్క ఓటరు సామాజక బాధ్యతగా తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ కోరారు. బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో మే 13వ తేదీ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పోలింగ్ ను పురస్కరించుకొని ఓటు హక్కు వినియోగం పై అవగాహన పెంపొందించేందుకు, ఓటింగ్ నమోదు శాతం పెంచేందుకు నిర్వహిస్తున్న స్వీప్ కార్యక్రమాల్లో భాగంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలోని మహిళా సంఘాలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ మాట్లాడుతూభారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటింగ్ శాతం అత్యధికంగా నమోదయ్యేందుకు మే 13వ తేదీన పార్లమెంటు ఎన్నికల పోలింగ్ ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహిస్తున్న దృశ్య ఓటు హక్కు పొందిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని, సామాజిక బాధ్యతగా తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ సెల్ ఫోను లో ఓటర్ హెల్ప్ లైన్ యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలని, ఎపిక్ కార్డు నెంబర్ ను యాప్ లో నమోదు చేస్తే ప్రతి ఒక్క ఓటరు తన ఓటు హక్కు ప్రాంతం, పోలింగ్ కేంద్రం వివరాలు తెలియ జేస్తుం దన్నారు. మహిళా సంఘాలు ఓటింగ్ శాతం 100 శాతం నమోదు అయ్యే విధంగా కృషి చేయాలన్నారు.ఓటు హక్కు వినియోగించు కోవడం ప్రతి పౌరుని బాధ్యతగా తీసుకుంటూ ఓటు హక్కు వినియోగించుకునేలా తోటి ఓటర్లను ప్రోత్సహించాలని ఎటువంటి ప్రలోభావాలకు లొంగకుండా ఓటు హక్కు వినియోగించుకునేలా మహిళలు బాధ్యత తీసుకోవాలన్నారు. స్వీప్ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ జడ్పీసీఈఓ అనిల్ కుమార్ జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ మొగులప్ప, స్వీప్ నోడల్ అధికారి వినోద్ కుమార్, మహిళా సంఘాలు పాల్గొన్నారు.

# ప్రధాని మోది రుణం తీర్చుకోవాలంటే కమలాన్ని గెలిపించాలి

## భాజపా జిల్లా ఉపాధ్యక్షులు బెజాడి బీరప్ప

బచ్చన్నపేట మే-8(మేజర్ న్యూస్ సూర్య) మండలంలోని తమ్మడపల్లి, పోచన్నపేట గ్రామంలో ఉపాధి బిజెపి నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఉపాధి హామీ పని వద్ద ప్రజలను బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బెజడి బీరప్ప కలిసి నరేంద్ర మోడీ దేశ ప్రజల కోసం ప్రవేశ పెట్టిన సంక్షేమ పతకాలను వివరించారు. మోది మరొకసారి ప్రధాని కావడానికి భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గారి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేసారు. పోచన్నపేట గ్రామంలోని మేస్త్రీల సంఘం మరియు విశ్వకర్మల సంఘంలో పెద్దలను కలిసి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని మోడీ ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సద్ది సోమిరెడ్డి, మాజీ ౹అఇఖి వైస్ చైర్మన్ బెజడి సిద్దులు, జిల్లా సోషల్ మీడియా కోకన్వీనర్ గద్దరాజు, బూత్ అధ్యక్షులు రవీంద్ర చారి,వెంకటేష్,శ్రీకాంత్,సాయి, భాస్కర రెడ్డి, మల్లేష్, సాంబయ్య మరియు తమ్మడపల్లి.., పోచన్నపేట భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు



పాల్గొన్నారు.

# సమ్మర్ క్రికెట్ క్యాంపులు సందర్శించిన డబ్ల్యు డిసిఏ అబ్జర్వర్స్

మహబూబాబాద్, టౌన్, మే 08, మేజర్ న్యూస్ (సూర్య): గ్రామీణ ప్రాంతాలలో క్రీడాకారులను ప్రతిభను వెలికి తీయడానికే క్యాంపులు. డబ్ల్యు డి సి ఏ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పెద్ది ప్రవీణ్ గౌడ్, చాగంటి శ్రీనివాస్ గత 17 రోజులుగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వరంగల్ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ డబ్ల్యు డిసిఏ సహకారంతో కొనసాగుతున్న సమ్మర్ క్రికెట్ క్యాంపును బుధవారం నాడు వరంగల్ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ అబ్జర్వర్స్ సందర్శిం చారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు ఏర్పాటుచేసిన కార్యక్రమానికి మహబూబాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఇన్చార్జ్ బి అజయ్ సారధి రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వరంగల్ డిస్ట్రిక్ట్ క్రికెట్





అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పెద్ది ప్రవీణ్ గౌడ్, చాగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ద్వారా గ్రామీణ ప్రాంతాలలో ఉన్న క్రీడాకారులను క్యాంపు ద్వారా మంచి క్రికెట్ నేర్పించి వారి ప్రతిభను వెలికితీయడానికే హెచ్సీఏ కృషి చేస్తుందని అన్నారు.. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ద్వారా తెలంగాణలో అన్ని ప్రాంతాలలో ఈ క్యాంపులు నిర్వహించబడుతున్నాయి అన్నారు ఈ క్యాంపు ల ద్వారా క్రీడాకారులు ఉపయోగించుకొని వారి యొక్క మంచి భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని పిలుపునిచ్చారు. మహబూబాబాద్ లో జరుగుతున్న ఈ క్యాంపు 150 మంది క్రీడాకారులతో చాలా మంచిగా జరుగుతుందని దీన్ని నిర్వహిస్తున్న బి అజయ్ సారధి రెడ్డి గారిని అభినందించి భవిష్యత్తులో మహబూబాబాద్ ప్రాంతం నుండి ఎంతోమంది క్రీడాకారులు రాష్ట్రానికి దేశానికి క్రికెట్ ఆడాలని తెలిపారు.. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఇన్చార్జ్ బి అజయ్ సారధి రెడ్డి. డబ్ల్యు డిసిఏ సీనియర్ క్రీడాకారుడు, అజయ్ కుమార్ రెడ్డి, సదాశివ్, అభినవ్ వినయ్, బి విజయ సారధి, మెతుకు కుమార్ తోట వినయ్ నవీన్ రెడ్డి మురళి, అయిని సంతోష్ బాస్కెట్బాల్ కోచ్ గెలిశాల కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.



## లక్ష్మిపురంలో ఇంటింటి ప్రచారం



కన్నాయిగూడెం, మే 08(మేజర్ న్యూస్ సూర్య): మహబూబాబాద్ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవితక్క కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని లక్ష్మిపురం గ్రామ కమిటీ అధ్యక్షులు నామని తిరుపతి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ కార్యకర్తలు ఇంటింటి ప్రచారం ముమ్మరం చేశారు. అనంతరం నామని తిరుపతి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన 100రోజుల్లో అన్ని హామీలు నెరవేరుస్తానని ఇప్పటికి రెండు లక్షల రుణమాఫీ అమలు చేయలేదన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు డిసెంబర్ 9న ప్రమాణ స్వీకారం రోజున 2లక్షల రుణమాఫీ అని ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికల్లో మాత్రం ఆగస్ట్ 15 వరకు రైతులకి రుణమాఫీ అని రైతులను మరోమారు మోసం చేయాలని చూస్తున్నాడు అసలు కాంగ్రెస్ పార్టీని నమ్మకండి అని ఓటర్లను కోరారు. అలాగే వ్యవసాయకూలీలకు 15వేలు, రైతుబంధు కింద ఎకరాకి 15వేలు,18 సంవత్సరాలు దాటిన మహిళలకు 2500అన్నాడు ఇప్పటి వరకు ఏ ఒక్క మహిళకు కూడా రూపాయి ఇవ్వలేదన్నారు. వృద్ధులకు ఆసరా పెన్షన్ 4వేలు, నిరుద్యోగ యువతకు నెలకు 4వేలు అన్నాడు ఇప్పటి వరకు ఇవ్వలేదు కానీ ఇప్పుడు కేంద్రంలో కాంగ్రెస్ వస్తానే హామీలు అమలు అమలవుతాయంటున్నారు. పేద ప్రజలకి ఇచ్చిన హామీలు ఇచ్చి మోసం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ తోనే తెలంగాణకు నిధులు తెచ్చుకుని అభివృద్ధి చేసుకున్నాం మళ్ళీ కూడా ఎంపీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి ఢిల్లీ మెడలు వంచి నిధులు తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు చిలుముల రాంబాబు, మైనార్టీ మండల అధ్యక్షులు ఎస్కె జావేద్, సీనియర్ నాయకులు బోట శ్రీరాములు, బొమ్మరాజు పోషన్న, ఐలన్న, రమేష్, పానెం సారయ్య, యూత్ నాయకులు దుర్గం నాగార్జున్, చిలుముల నవీన్, అంకని అశోక్, చిలుముల ప్రవీణ్, డాక్టర్ రమేష్, వినోద్, ఆదినారాయణ మరియు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు

## తాను ఎలాంటి దందాలు చేయలేదు

### దమ్ముంటే నిరూపించండి :ఎంపీపీ భీమగాని సౌజన్య



గీసుగొండ మే8 మేజర్ న్యూస్ సూర్య :నిన్న మంత్రి కొండా సురేఖ , ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఫోన్ సంభాషణ వైరల్ అయిన విషయం తెలిసిందే. ఇదే విషయమై ఎంపీపీ భీమగాని సౌజన్య స్పందించారు తన పై కొండా సురేఖ అసత్య ఆరోపణలు చేశారని, తాను అవినీతికి పాల్పడలేదని, మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డితో గాని మొరం దందాలతో గాని ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. అందులో భాగంగానే తాను తప్పు చేయలేదని మైసమ్మ ఆలయంలో తడిబట్టలతో స్నానం చేసి కొబ్బరికాయ కొట్టానని తెలిపారు. తనపై తప్పుడు సమాచారం ఇచ్చిన వారు నిజాయితీగా ఉంటే కోటగండి మైసమ్మ ఆలయంలో తడిబట్టలతో స్నానం చేసి నిరూపించుకోవాలని సవాల్ విసిరారు.

# ప్రశాంతమైన ఎన్నికల నిర్వహణకు

# పోలీస్ శాఖ సిద్ధం



### సమస్యాత్మక గ్రామాలపై దృష్టి సారించాలి

### ప్రజలకు అవగాహన కల్పించాలి

### జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

మహబూబాబాద్ టౌన్,మే 8,మేజర్ న్యూస్(సూర్యప్రశాంతమైన ఎన్నికల నిర్వహణకు పోలీస్ శాఖ సిద్ధంగా ఉందని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అన్నారు.బుధవారం మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ జిల్లా పోలీస్ అధికారులతో మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ కాన్ఫరెన్స్ హాల్ లో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం లో జిల్లా పోలీస్ యంత్రాంగం నిర్వహించవలసిన విధులు, బాధ్యతలు గురించి సమీక్షా నిర్వహించారు. ఎన్నికలకు ముందు 72 గంటల నుండి చేయవలసిన కసరత్తుల గురించి అధికారులకు వివరించారు.ఎన్నికల ప్రక్రియ మొదలయినా సమయం నుండి బ్యాలట్ బాక్సులు సంరక్షణ, కౌంటింగ్ మరియు ఫలితల వెల్లడి వరకు పోలీస్ అధికారులు సిబ్బంది అప్రమత్తం గా ఉండాలని ఎస్పీ సూచించారు. సమస్యాత్మక ప్రాంతాల్లో పోలింగ్ నిర్వహణకు ఆటంకాలు లేకుండా ఉండేలా పోలీసు సిబ్బందిని నియమించాలన్నారు.ఓటింగ్ కు అవసరమయ్యే సామాగ్రి పోలింగ్ కేంద్రాలకు చేర్చేలా బందోబస్తు చేపట్టలన్నారు. పోలింగ్ తో పాటు ఈవీఎంల భద్రత, ఓట్ల లెక్కింపు రోజున కట్టుదిట్టమైన భద్రత కల్పించేలా పోలీస్ శాఖ కార్యాచరణ గురించి వివరించారు. జరగనున్న పోలింగ్ నేపథ్యంలో సమస్యాత్మక గ్రామాలను పోలీస్ శాఖ గుర్తించింది గతంలో ఎన్నికల సందర్భంగా జరిగిన గొడవల దృష్ట్యా వీటిని ఎంపిక చేశారు. ఆయా కేంద్రాల పై పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని అన్నారు. రౌడీలు పాత నేరస్తులు గొడవలకు పాల్పడే వారిని గుర్తించి కౌన్సిలింగ్ ఇచ్చి



. ~హశీల్దారుల ఎదుట వారిని బైండోవర్ చేయాలాన్నారు.. నిత్యం వారి కదలికల పై దృష్టి సారించాలని అన్నారు. స్థానిక సీఐలు, ఎస్సైలు గ్రామాలలో ప్రజలతో సమావేశాలు ఏర్పాటు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు.జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా స్థానిక పోలీసుల సహకారంతో కేంద్ర బలగాలు విధులు నిర్వహిస్తారు. ఇప్పటికే చేరుకున్న కేంద్ర బలగాలకు తోడు సర్కిల్ కేంద్రాల పరిధిలోకి అదనపు బలగాలతో ఎన్నికలు నిర్వహించాలన్నారు.ఎన్నికల నేపథ్యంలో పోలీస్ శాఖ పూర్తిగా అప్రమత్తంగా ఉందన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, ట్రైనీ ఐపీఎస్ పండరి చేతన్, మహబూబాబాద్ డిఎస్పీ ఎన్.తిరుపతి రావు, ఏ.ఆర్ డిఎస్పీ విజయ్ ప్రతాప్, సీఐలు, ఎస్. ఐ లు, అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ విజయాన్ని ప్రతిబింబించేలా భారీ చేరికలు

### ఎమ్మెల్యే మురళి నాయక్

నెల్లికుదురు మే 8 మేజర్ న్యూస్(సూర్య) : కాంగ్రెస్ పార్టీ విజయంలో తమకు స్థానం కావాలనిఅధిక సంఖ్యలో పార్టీలో చేరుతున్నారని మహబూబాబాద్ శాసనసభ్యులుభూక్య మురళి నాయక్ అన్నారు.బుధవారం మండలంలోని రామన్నగూడెం గ్రామంలోఎమ్మెల్యే మురళి నాయక్ ఆధ్వర్యంలోఅధిక సంఖ్యలోఎర్రబెల్లి గూడెం,కాచికల్,రత్తి రామ్ తండా,రామన్నగూడెంగ్రామాల నుండిబిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులుభూముల శ్రీను,డిసిసి ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్ ఆధ్వర్యంలోరత్తి రామ్ తండా గ్రామ శాఖ అధ్యక్షులుగుగులోతు రాజేందర్ నాయక్,వార్డు సభ్యులుగుగులతో వెంకన్న, సంతోష్, యాదవసంఘంమండల అధ్యక్షులుబొల్లు లింగమూర్తి,రామన్నగూడెం మాజీ ఉపసర్పంచ్ ఐలయ్య,తో పాటు 200 మందికాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలోప్రజలందరూ విసుగు చెంది ప్రజల ఇష్టంతో ఎన్నికైన కాంగ్రెస్ పార్టీప్రజలందరికీ మేలు చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గ్యారెంటీలను అమలు చేస్తూ, అభివృద్ధి పనులకుచేయూతగాఎంపీ నిధులు అందాలంటేకాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థికేంద్ర మాజీ మంత్రి పోరిక బలరాం నాయక్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలనిఅన్నారు.ఉపాధి హామీ ప్రవేశపెట్టింది కాంగ్రెస్ పార్టీ అనికేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచిన వెంటనే ఉపాధి హామీ రోజు



కూలికి 400 రూపాయలుఇప్పిస్తామని అన్నారు.గతంలో ఎంపీగా గెలిచినటిఆర్ఎస్ బిజెపిఅభ్యర్థులు గెలిచిన తర్వాతగెలిచిన నియోజకవర్గంఏం అభివృద్ధి చేశారని కోట్లు అడగడానికి ఏ ముఖం పెట్టుకొని వస్తున్నారని మండిపడ్డారు. వారికి గుణపాఠంలా కాంగ్రెస్ పార్టీహస్తం గుర్తుకు అత్యధిక మెజారిటీఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలోమండల అధ్యక్షుడు గోల్లపల్లి ప్రభాకర్,సీనియర్ నాయకులు సత్యపాల్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుఎదల్ల యాదవ రెడ్డి,మాజీ జడ్పిటిసి వెంకటేశ్వర్లు,కాసం లక్ష్మారెడ్డి,బాలాజీ నాయక్,కాసం రంజిత్ రెడ్డి,ఇట్టే దేవేందర్ రెడ్డి,రావుల సతీష్,వడ్డెబోయిన బాబురావు,సుంకరి శ్రీను,తదితరులు ఉన్నారు.